# ది స్విండ్లర్

బలరాం బాత్‌రూమ్ లోంచి బయటకు వచ్చేసరికి జయంతి దీక్షగా పేపర్ చదువుకుంటోంది. కిటికీలోంచి పడుతున్న లేత ఎండ ఆమె చెక్కిళ్లను నిమురుతోన్న దృశ్యం చూసి అతను పరవశించాడు. వెళ్లి ఆ చెక్కిళ్లను తనే స్పృశించాలని అనిపించిందాతనికి. కానీ ఆమెకిచ్చిన మాట గుర్తుకు వచ్చి ఆగిపోయాడు.

అసలు జయంతీ, తనూ ఒకే గదిలో ఒక రోజు గడపగలుగుతారని ఊహించలేదతను. మూడేళ్ల క్రితమే ఆమె పరాయి స్త్రీ అయిపోయింది. ఆమె తండ్రి అతన్ని కాదని జయ్‌కిచ్చి పెళ్లి చేసినప్పుడే అతనికి తెలిసిపోయింది. ఆమెను మళ్లీ చూడడం కల్ల అని. కానీ కల్లలు, కలలు కూడా నిజమవుతాయని తెలిసింది మూడురోజుల క్రితమే. ఆఫీసు పని మీద అతనీ ఊరు రావడం, ఒక పార్టీలో జయ్‌ను, జయంతిని కలవడం జరిగింది. జయంతి అతన్ని పరిచయం చేయగానే వెంటనే జయ్ అనేశాడు

"మీరేనా బలరాం? చాలా విన్నాను. డబ్బు లేదన్న కారణంగా మా మావగారు పిల్ల నివ్వనన్నారుటగా! ఎనీవే థాంక్యూ ఫర్ లీవింగ్ జయంతి ఫర్ మీ!"


బలరాం బిత్తరపోయాడు, జయంతి అన్నీ చెప్పేసినట్టుందనుకుని. తర్వాత జరిగిన సంభాషణలో జాగ్రత్త పడవలసి వచ్చింది. తనింకా పెళ్లి చేసుకోలేదని చెబితే జయంతి కోసమే అని తెలిసిపోతుందని పెళ్లయిందని బొంకాడు. కానీ జయంతి గడుసుది. పట్టేసింది. అరగంట తర్వాత ఫౌంటెన్ వద్ద ఒంటరిగా తారసిల్లినప్పుడు అడిగేసింది.

"నీకు పెళ్లయిందా? పర్సు తియ్. నీ భార్య ఫొటో చూస్తాను." అని.

అబద్ధాన్ని కమ్ముకోవడం కూడా రాదు బలరాంకి. పేలవంగా నవ్వాడు.

"నా కోసమే కదూ! నేను చూడు హాయిగా కులుకుతున్నాను. నువ్వు మాత్రం, నా కోసం..." అంటుండగానే ఆమె గొంతు గద్గదమయింది.

"ఛ, ఛ. అలా అనుకోకు. జయ్ అందగాడు, ధనవంతుడు. నీకు తగిన భర్త. పేర్లు కూడా




ఎమ్బీయస్ ప్రసాద్

కుదిరాయి చూడు. అతని స్థానంలో నన్నూహించుకుంటే నీ మీద జాలి వేస్తుంది నాకు." అని ఓదార్చాను.

"నీకు తెలియదులే, బలరాం. నువ్వొట్టి అమాయకుడివి." అంటూ జయంతి వెళ్లిపోయింది. రాత్రి గడుస్తున్న కొద్దీ జయ్ తాగడం ఎక్కువయిపోయింది. జయంతి వచ్చి బలరాం టేబుల్ వద్ద కూచుంది మౌనంగా. ఒక అరగంట గడిచేక అడిగింది

"నేను మా ఆయన్ని వదిలిపెట్టి వచ్చేస్తే నన్ను స్వీకరిస్తావా, బలరాం?" అని.

"జోక్స్ వేసే విషయమా అది? అతని లాటి వాణ్ణి నువ్వు వదిలిపెట్టడ మేమిటి!?"అన్నాడు బలరాం.

"కారణాలు నీ కనవసరం. నువ్వు అడగావద్దు. నేను చెప్పా చెప్పను. ఎల్లుండి డైరెక్టుగా నీ హోటల్‌రూమ్‌కి వచ్చేస్తాను. నీతోనే ఉంటాను. అతనికి విడాకులు ఇవ్వను. కోర్టు కెక్కను: సరేనా?" అంది జయంతి దృఢంగా.

"అంతకంటేనా?" అన్నాడు బలరాం అయోమయం, ఆనందం కలిసిపోగా.

"ఇంకో విషయం. నేను సరేననేదాకా నువ్వు నా ఒంటి మీద చెయ్యి వెయ్యగూడదు. నీకు సమ్మతమయితేనే చెప్పు. నువ్వు మంచివాడివి, మాట మీద నిలబడేవాడివి అని నాకు తెలుసు. ఒకే కప్పు కింద కలిసి ఉన్నా కాపురం చేయడానికి వీలు లేదు, నేను మానసికంగా ఎడ్జస్ట్ అయ్యేవరకూ. ఏమంటావు?"

బలరాం కాదనే ప్రశ్నే లేదు. అసలు జయంతి పట్ల అతనికున్న ఆరాధనకు హద్దులు లేవు. ఆమెను కాదని అతను అన్నదెన్నడూ లేదు, చిన్నప్పుడు కలిసి ఆడుకున్న దగ్గర్నుండీ జయంతిదే పైచేయి.

జయంతి మాట నిలబెట్టుకుంది. నిన్న ఉదయమే వచ్చేసింది. చిన్న సూట్‌కేసుతో, "నేను ఎందుకు వచ్చేశానని, అంత డబ్బు, హోదా కాలదన్నుకుని ఎందుకు రావలసి వచ్చిందనీ ఇలాటి ప్రశ్నలు వేయవద్దు. సమయం వస్తే నేనే చెబుతాను." అని వస్తూనే వార్నింగ్ ఇచ్చేసింది. అతను అడగలేదు. ఒక పగలు, రాత్రి పక్క పక్క మంచాల మీద గడిపినా ఆమె శరీరాన్ని తాకలేదు.

అలాటిది తెల్లవారేసరికి ఆమెను చూసేసరికి మనస్సు చలించిందతనికి. అతని కంటే ముందుగానే లేచి స్నానం చేసి, జుట్టు ఆరబెట్టుకుంటూ పేపరు చదువుకుంటూన్న ఆమె అతి మనోహరంగా కనబడిందాతనికి. వెళ్లి ఆమె శిరోజాలలో, ఉరోజాలలో మొహం దాచుకుందామనిపించింది. మంచులో తడిసిన గులాబిలా ఉన్న ఆమెను సంపూర్ణంగా ఆఘ్రాణించబుద్ధేసింది.

ఎడిటోరియల్ పేజీ తిరగేస్తూ ఇటువైపు చూసిన జయంతి కంటికి చిత్తరువులా నిలబడిపోయిన బలరాం కనబడ్డాడు.

"గుడ్‌మార్నింగ్! ఏమిటి అలా నిలబడిపోయావ్? నిలబడే కలలు కంటున్నావా?" అని పలకరించింది.

"కలల కన్యను చూస్తున్నాను." అన్నాడు బలరాం పొయెటిక్‌గా.

జయంతి తనను తాను చూసుకుని సర్దుకుని కూచుంది. చిరునవ్వు నవ్వుతూనే "జాగ్రత్త, కలల లాగానే కలల సుందరి కూడా కరిగిపోగలదు." అని హెచ్చరించింది. ఆమె యాదృచ్ఛికంగానే అలా అన్నా ఆ మాట నిజమై కూచుంది కాస్సేపటికే. పేపరు చూస్తున్న జయంతి బిజినెస్ సెక్షన్ దగ్గరకు వచ్చేసరికి ఉలిక్కిపడింది. అలా చూస్తూ ఉండిపోయింది. కాఫీకి ఆర్డరిచ్చి వచ్చిన బలరాం కంగారుపడ్డాడు పాలిపోయిన ఆమె ముఖం చూసి.

"ఎస్కే ఫైనాన్స్ పై కేసు పెట్టారని వచ్చింది పేపర్లో." అంది ఆమె సమాధానం చెప్పినట్టు.

"అయితే నీకేం?" అన్నాడు బలరాం తికమకపడుతూ.

"అది జయ్‌కి సంబంధించినదే. ఇలాటి కష్టసమయంలో అతన్ని నేను విడిచిరావడం భావ్యం కాదు," అంది జయంతి నెమ్మదిగా.

"అంటే!?"

"అంటే... నేను వెనక్కి వెళ్లిపోతాను. అతని వదిలిపెట్టడానికి నేను సిద్ధమే కానీ, సరిగ్గా ఇలాటి ఇబ్బంది వచ్చినప్పుడు ఇలా చేయడం దుర్మార్గం అనిపిస్తోంది. ఆపద వచ్చినప్పుడు భార్య కూడా ద్రోహం చేసిందని అతను అనుకోకూడదు. ఇవన్నీ కాస్త సెటిల్ అయ్యేవరకూ నేను అతనికి అండగా నిలవాలి." అంది జయంతి ఒక్కొక్క మాట పేర్చుకుంటూ.

ఆమె నిర్ణయం బలరాంకు నచ్చలేదు. కానీ ఆమె చెప్పినది కూడా సబబైనదే కాబట్టి ఏమీ అనలేకపోయాడు. "కంగారుపడకు. కాఫీ తాగి కాస్సేపు తాపీగా ఆలోచించు. నువ్వేం చేసినా నాకు సమ్మతమే. నువ్వు ఏ విధంగానూ మనస్సు కష్టపెట్టుకోవడం నేను సహించలేను." అన్నాడు కొంతసేపటికి.

జయంతి కళ్లల్లో నీళ్లు. "బలరాం. నీ అంతటి

## రంభ హో హో హో!!

ఈ మధ్య అంతగా చిత్రాల్లేని రంభకు బాలీవుడ్‌లో ఓ చిత్రంలో హీరో గోవింద-సుస్మితా సేన్‌లతో చేసే అవకాశం కలిగింది. డేవిడ్‌ధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి జితేంద్ర నిర్మాత. ఈ చిత్రంలో తారాదేశ్‌పాండేను సెకెండ్ హీరోయిన్‌గా తీసుకున్నారు. కానీ షూటింగుకు ఒక్కరోజు ముందుకూడా తార చిరునామా దొరక్కపోయేసరికి, జితేంద్ర, ఆమెతో అంతదాకా తీసిన భాగాన్ని తీసేసి, ఆ పాత్రకు రంభను ఎంపిక చేశాట్ట. దాంతో రంభకు లక్కీఛాన్సు తగిలింది. పైగా రంభ పాత్ర నిడివి కూడా పెంచారట. మునుపు తారకు ఒకటే పాటసీనుంటే, రంభకు రెండుపాటలున్నాయట. మరింకేం, రంభ పంట పండినట్లే! ఇందులో కనుక ప్రేక్షకులను ఆకట్టుకుంటే మరిన్ని చిత్రాలొస్తాయి. ఆల్ ద బెస్ట్ రంభా!

ఎస్.



## నిజజీవితంలోనూ విలనే!

ఆంకర్‌గా వుండి 'హమ్ ఆప్ కే హైం కౌన్?' చిత్రంతో సినీనటి అయిన రేణుకాసహానేతో బాలీవుడ్ విలన్ ఆశుతోష్‌రాణా ప్రేమాయణం చాలా ఏళ్లుగా సాగుతూందని అందరికీ తెలిసిందే. ఇప్పుడు మరో హాట్ న్యూస్ వినిపిస్తూంది. అదేమిటంటే, రాణా తన ప్రేయురాలైన రేణుక మిత్రురాలు సోనమ్‌మల్హోత్రాతో కూడా తాజాగా ప్రేమసంబంధాలు ఏర్పరచుకున్నాట్ట. కానీ రేణుకకు తన స్నేహితురాలిమీద గాఢవిశ్వాసం వుందట. అందుకనే రాణాతో సోనమ్ కలిసి పనిచేసినా ఆమె అభ్యంతరపెట్టలేదట. అయినా రోజుకో రంగు మారుస్తున్న బాలీవుడ్‌లాంటి రంగంలో ఎవరినైనా నమ్మదగునా రేణుకా? జాగ్రత్త సుమా! కాస్త కళ్లు తెరిచి గమనించు!

ఎన్.



నైస్ పర్సన్, ఉత్తముడు కాగడా వేసి వెతికినా కనబడడు. లెట్ మీ థింక్ ఇట్ ఓవర్." అంది.

అన్నట్టుగానే బట్టలు సర్దుకుంటూ కూడా ఆలోచనలో పడింది. వెళ్లడానికి రెడీ అయి కూడా సూట్‌కేసు ముందు పెట్టుకుని అరగంట సేపు కూచుంది. చివరకి తిరిగి వెళ్లడానికే నిశ్చయించుకుని ఆటోను పిలవమన్నప్పుడు మాత్రం బలరాం బావురుమన్నాడు. అప్పుడతన్ని చూసి ఆమె ఊగిసలాడింది ఒక్క నిమిషమే! అతని చేయి తడుతూ," హోల్డ్ ఇట్, మై ఫ్రెండ్! ఇదేదో తేలేదాకానే కదా నేను అతనితో ఉండేది." అంది.

జయంతి ఇల్లు చేరేసరికి జయ్ సోఫాలో అడ్డదిడ్డంగా పడివున్నాడు. ఫోన్ పక్కన పడేశాడు. ఎవరి కాల్స్ రిసీవ్ చేసుకోదలుచుకోలేదు లాగుంది. జయంతిని చూస్తూనే "వచ్చావా?" అంటూ ఆర్తిగా కౌగలించుకున్నాడు. "ఈ పనివాళ్లు చూడు, నువ్వు ఎక్కడికో వెళ్లిపోయావ్ అన్నారు."

"మిమ్మల్ని వదిలి ఎక్కడికి వెళ్లిపోతాను? మీరెలాగూ రేసులకు వెళ్లారు కదాని ఫ్రెండు మ్యారేజుంటే విజయవాడ వెళ్లాను. ఎప్పుడు వచ్చారు బెంగుళూరు నుంచి?" అంది జయంతి అతని తల నిమురుతూ.

"పొద్దున్నే! పేపరు చూశావా? అంతా గడబిడయిపోయింది. అందరూ ఫోన్లు చేసి ఒకటే అడగడం. ఏం చెయ్యాలో పాలుపోవడం లేదు. సమయానికి ఆడిటరు కూడా ఊళ్లో లేడు. ఇలా అయితే మార్కెట్లో తలెత్తుకోవడం కష్టం. ఏదో ఒకటి చెయ్యాలి." అన్నాడు దిగాలుగా.

జయంతి అతని తలను ఒడిలోకి తీసుకుని హత్తుకుంది. "చేద్దాం. ఖంగారు పడవద్దు. నేనున్నానుగా మీ పక్కన! భయం ఎందుకు? రెండు, మూడు రోజులు రెస్టు తీసుకోండి. ఎవరైనా వస్తే, ఫోన్ చేస్తే నేను చూసుకుంటాను."

జయ్ మొహంలో కొత్త వెలుగు వచ్చింది."నీలాటి భార్య నా చెంత ఉంటే ఇక నేను వర్రీ కావటం దేనికి?" అన్నాడు ఆమె కళ్లలోకి చూసి నవ్వుతూ.

జయంతి అతనికి ఇచ్చిన మానసిక స్థైర్యం వల్లనో ఏమో మూడురోజుల్లో జయ్ మామూలు మనిషయ్యాడు. ఒకటి రెండు సార్లు ఇల్లు వదిలి బయటకు కూడా వెళ్లివచ్చాడు కూడా. మూడో రోజు సాయంత్రం భార్యను పిలిచి, "జయంతీ, ఇవాళ సాయంత్రం పార్టీకి వెళదాం పద. బిజినెస్ సర్కిల్ కాదులే. మా రేస్‌క్లబ్ ఫ్రెండ్స్. వర్రీలు వదులుటుకుంటే తప్ప బుర్రకు పదును పెట్టలేం." అన్నాడు.

జయంతి సంతోషించింది. పార్టీ కెళ్లి కేరింతలు కొడితే అతను ధైర్యాన్ని, స్థైర్యాన్ని తిరిగి తెచ్చుకోగలడని ఆమెకు తెలుసు. కానీ అతని కోరిక విని తెల్లబోయింది.

"క్రితం సారి నీ పుట్టినరోజుకి కొనివ్వలేదూ ఆ స్కర్ట్ వేసుకుని రా పార్టీకి." అన్నాడు జయ్.

"అదా? ఛ, ఛ. బొత్తిగా అబ్‌సీన్‌గా ఉంటుంది. ముందూ, వెనకా చాలా లో కట్. పుట్టినరోజు పూటా మీరు అప్‌సెట్ అవుతారని ఆ రోజు పార్టీకి వేసుకున్నాను కానీ మళ్లీ దాన్ని ముట్టుకోలేదు. అది వేసుకుంటే నాకు సిగ్గు వేస్తుంది బాబూ!"

"అది నువ్వు వేసుకుని వస్తూ ఉంటే నిన్ను చూసిన వాళ్లందరూ నా అదృష్టానికి కుళ్లి, కుళ్లి ఏడవాలి. అది నా కెంత మొరేల్ బూస్టరో నువ్వు ఊహించలేవు. ఇవాళ, నా కోసం అది వేసుకుని రా." అని పట్టుబట్టాడు జయ్.

జయంతి చాలాసేపు ఒప్పుకోలేదు. చివరికి వాదనలు పెరిగి, జయ్ డిప్రెషన్‌లోకి వెళ్తున్నాడని గ్రహించినప్పుడు ఒప్పుకోక తప్పలేదు. అతని కోరికను మన్నించినందుకో ఏమో పార్టీలో మహా హుషారుగా ఉన్నాడు. తిరిగివస్తూంటే ఆమె అంది. " ఈ డ్రస్ వేసుకోవడం ఇదే ఆఖరిసారి. ఇంక ఏ కోరికలూ కోరకండి."

"రేపటినుండి ఈ డ్రస్ వేసుకోవద్దు కానీ ఇవాళే నాది ఒకే ఒక్క కోరిక తీర్చేయ్." అన్నాడు జయ్ ఇంటి బయటే కారు ఆపుతూ.

"పోర్టికోలో పెట్టరూ... రాత్రి పది అయింది. మళ్లీ బయటకి వెళ్లాలా మీరు?" అడిగింది జయంతి.

"వెళ్లాలి. నేను కాదు నువ్వు. చెప్పేది జాగ్రత్తగా అర్థం చేసుకో. మా కంపెనీ వ్యవహారాలు అనుకున్న దాని కంటే అధ్వాన్నంగా తయారయ్యాయి. కొన్ని ముఖ్యమైన కాగితాలు ఆఫీసర్లు పట్టుకుపోయారు. అవి కనక బయటకొస్తే పరువు పోతుంది. ఆత్మహత్య చేసుకుని చావాల్సిందే తప్ప గతి లేదు. ఆ పేపర్లు ఒకతని దగ్గర ఉన్నాయి. అతను మనకు కావలసినవాడే. బలరాం!" అన్నాడు జయ్ సీరియస్‌గా.

జయంతి కాస్త ఆగి ఊపిరి పీల్చుకుంది. "బలరామా? అతని దగ్గరకి వెళదాం. అడిగి చూద్దాం." అంది.

"వెళదాం కాదు. నేను వచ్చినా లాభం లేదు. అతనికి నా మీద అసూయ తప్ప ప్రేమ ఉండడానికి వీలు లేదు. నువ్వయితే చిన్నప్పటినుండి తెలిసున్నదానివి. ఫ్రెండువి. నువ్వడిగితే కాదనడు. ఇప్పుడే కార్లో వెళ్లి ఆ కాగితాలు అడిగి పట్టుకొచ్చేయ్. కాల్చి పారేస్తే మనం గట్టెక్కినట్టే."

"ఇప్పుడా? ఇంత రాత్రా? నేను ఒక్కత్తినీనా? మీకేమైనా మతిపోయిందా?"

"ఫరవాలేదు. తెల్లవారిందంటే అతని వద్దనుండి ఆ పేపర్లు వెళ్లి పోతాయని ఆడిటర్ చెప్పాడు. ఇది నా లైఫ్ అండ్ డెత్ క్వెశ్చన్."

"చాల్లెండి." అంటూ ఆమె ఇంట్లోకి విసవిసా వచ్చేసింది. ఆమె వెనకాలే బెడ్‌రూములోకి వచ్చిన జయ్ డ్రెస్సింగ్ టేబుల్ డ్రాయర్ తెరిచి పిస్తోలు బయటకు తీసి కణతలకు గురిపెట్టుకున్నాడు. బాత్‌రూమ్‌లోంచి బయటకు వచ్చిన జయంతి అది చూసి కంగారు పడింది. "ఏమండీ, ఏమిటా పని?" అంటూ.

"నేను చెప్పినట్లు చేయకపోతే నాకిదే గతి!" అన్నాడు జయ్ అతి గంభీరంగా.

"సరే, మీ ఇష్టం. వెళతాను. నాకు బలరాం ప్రవర్తన మీద నమ్మకం ఉంది. పది నిముషాల్లో బట్టలు మార్చుకుని బయలుదేరుతాను. మీరు ఏ అఘాయిత్యం చేయకండి." అని దిగివచ్చింది జయంతి.

"బట్టలు మార్చుకునే అవసరం లేదు. ఇలాగే, ఇప్పుడే వెళ్లు. ఆలస్యం అయిన కొద్దీ డేంజరే! వెళ్లి అతన్ని ఎలాగో అలాగ కన్విన్స్ చేసి తీసుకురా!" అని మంకుపట్టు పట్టాడు జయ్.

అతన్ని దీర్ఘంగా చూస్తూ ఉండిపోయింది జయంతి. రెండు నిముషాలు తర్వాత ఆమె 'సరే, వెళతాను, కారు బయటే ఉందిగా' అన్న తర్వాతనే అతను పిస్టల్ లోపల పడేశాడు.

జయంతిని చూస్తూనే బలరాం ఉలిక్కిపడ్డాడు. "స్కర్ట్, షూస్, గ్లవ్స్, బాబ్డ్ హెయిర్ అచ్చం దొరసానిలా ఉన్నావ్. ఇంతరాత్రి వేళ ఎక్కడికి బయలుదేరావ్- జయంతీ?" అంటూ కంగారుపడ్డాడు.

"నీ దగ్గరకే. మా ఆయన పంపాడు. నీ దగ్గర ఆయన కంపెనీ పేపర్లు ఉన్నాయటగా! అడిగి తీసుకురమ్మన్నాడు." అంది జయంతి డైరెక్టుగా విషయంలోకే వస్తూ.

"మీ ఆయన పేపర్లా!? నా దగ్గర ఉన్నవి ఎస్కే ఫైనాన్స్ సంజయ్ కుమార్‌వి..."

"జయ్ పూర్తిపేరు సంజయ్ కుమారని నీకు తెలియదు కాబోలు.."

"ఓహ్!" అంటూ కుర్చీలో కూలబడిపోయేడు బలరాం. "జయంతి! ఐ యామ్ సారీ టు సే... మీ ఆయన చాలా పెద్ద ఫ్రాడ్. జనం డబ్బు చాలా గోల్‌మాల్ చేసాడు. ఎ గ్రేట్‌స్విండ్లర్. కంపెనీ డబ్బుతో రేసులాడి చాలా పోగొట్టాడు. జైలు శిక్ష ఖాయం." అని ఆగేడు.

జయంతి ఏమీ మాట్లాడకపోవడంతో " ఈ పరిస్థితుల్లో నేనేం చేయాలని ఆశిస్తున్నావ్? నేనెప్పుడూ నిజాయితీగానే వ్యవహరించేను. కాని నీ సంగతి వేరు. నిన్ను కాదనలేని వీక్‌నెస్ నాది. ఏం చేయమంటావో చెప్పు. అదే చేస్తాను." అన్నాడు కాసేపటికి బలరాం కళ్లు తుడుచుకుంటూ.

"అయితే ఆ పేపర్లు నా కిచ్చేసేయ్." అంది జయంతి స్థిరంగా.

బలరాం వెంటనే ఆ పేపర్లు పట్టుకొచ్చి ఇచ్చినప్పుడు జయంతి కన్నీళ్లు ఆపుకోలేకపోయింది. బలరాం "యూ ఆర్ సింప్లీ గ్రేట్"అంటూ బయటకు నడిచింది. ఆమె అందుకున్న పని పూర్తి చేసి ఇల్లు చేరేసరికి పన్నెండు గంటలయింది. జయ్ హాల్లోనే వెయిట్ చేస్తున్నాడు. ఆమెను చూడగానే దిగ్గున లేచి నిలబడ్డాడు. ఆమె మౌనంగా బెడ్‌రూమ్‌కి నడిచింది. ఏం జరిగిందో తెలియక అతనూ వెంట నడిచాడు.

"పని అయింది." అంది జయంతి క్లుప్తంగా తలుపులు మూస్తూ.

"అమ్మయ్య, ఇక నాకు టెన్ ష్ న్ లేదు." అని సంతృప్తిని వెల్లడించాడు జయ్.

"నేను ఇప్పటిదాకా రాలేదన్న టెన్షన్ లేదా?" అడిగింది జయంతి.

"వెళ్లింది నీ ఫ్రెండు దగ్గరకేగా! భయం ఎందుకు?" అన్నాడు జయ్ చులాగ్గా.

"ఎంత ఫ్రెండయినా ఇలాటి బట్టలేసుకుని, ఇంత రాత్రి..." రొక్కించింది జయంతి.

"జయంతీ, ఇక ఈ విషయం వదిలిపెట్టు. దాని గురించి మనం మాట్లాడుకోవడం అనవసరం. జరిగిందేదో జరిగిపోయింది. మన కష్టాలు గట్టెక్కాయి. లెటజ్ సెలబ్రేట్ ఇట్." అంటూ విస్కీ బాటిల్ తీయబోయేడు జయ్.

"జయ్, మీ కష్టాలు గట్టెక్కాయి కాబట్టి, మీరు ఇప్పుడు డిప్రెషన్‌లో నుండి బయటకు వచ్చేరు కాబట్టే మీ వద్ద దాచిన విషయం ఇప్పుడు చెప్తాను. మీకు పనివాళ్లు చెప్పినది కరక్టే. నేను మిమ్మల్ని, ఇంటిని విడిచి వెళ్లిపోయాను. బలరాం దగ్గరకి. కానీ లెట్ మీ టెల్ యూ..అతనెంత జంటిల్‌మనో తెలుసా? నేను వద్దంటే నన్ను ముట్టుకోను కూడా ముట్టుకోలేదు. పేపర్లో మీ న్యూస్ చూసి, నేను వెనక్కి వచ్చేస్తా నంటే అడ్డు చెప్పలేదు..." జయంతి చెప్పింది అతని కేసి సూటిగా చూస్తూ.

జయ్ మొహం ఎర్రబారింది. చేతిలో ఉన్న గ్లాసులోని విస్కీ గొంతులోకి పోసుకుని "....సరే, సరే... నేను నిన్ను క్షమించాను. ఇక ఆ విషయం వదిలిపెట్టు." అన్నాడు చికాగ్గా.

"కానీ నేను క్షమించలేను." అంది జయంతి సీరియస్‌గా.

"ఎవర్ని?" తెల్లబోయాడు జయ్.

"మిమ్మల్ని. మీకు ఇతర స్త్రీలతో సంబంధాలు ఉన్నాయని తెలిసి మిమ్మల్ని విడిచిపెట్టి వెళ్లిపోయినా, నా మనసులోనుండి మిమ్మల్ని పూర్తిగా తుడిచివేయలేకపోయాను. కారణం వాళ్లందరితో బాటు నాక్కూడా మీ మనస్సులో చోటు ఉందని నమ్మడం వల్ల! ఇవాళ నాకు తెలిసిపోయింది. మీరు నన్ను ప్రేమించడం లేదని. మీరు నన్ను పెళ్లి చేసుకున్నది నా అందాన్ని ఇంకోళ్లకు ఎరవేసి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి అని అర్థమయింది. మీ దృష్టిలో నేను ఇంత చులకన అయిపోయానా?" అంటూ ఏడవసాగింది జయంతి.

## రంగులు మార్చిన రాణి!

ఒకప్పుడు-అంటే రాణీముఖర్జీ, తన తల్లితోపాటు ముంబయిలోని లోఖండ్‌వాలా ప్రాంతంలో వేషాలకోసం ఎక్కే స్టూడియో, దిగే స్టూడియోగా వున్నప్పుడు-కాస్త బొద్దుగా వుండేదట. ఆమెకు పాత్రఇవ్వటం సంగతలా వుంచి కనీసం మాట్లాడటానికి టైం ఇవ్వటానిక్కూడా ఎవరూ ఇష్టపడేవారు కారట. కానీ తండ్రి రామ్‌ముఖర్జీతో కుటుంబస్నేహం గల ఒక నిర్మాత సలీమ్ రాణిని తన 'రాజా కీ ఆయేగీ బారాత్' చిత్రంలో తీసుకున్నాట్ట. తరువాత 'మెహందీ, బాదల్, మిట్టీ' చిత్రాల్లోనూ ఆయన రాణినే తీసుకున్నాడు. 'మిట్టీ'లో తనిష్టప్రకారం హీరోనూ, దర్శకుడినీ మారిస్తేనే నటిస్తానందట రాణి. 'బాదల్' సందర్భంగా హీరో బాబీదేవల్‌నూ, దర్శకుడు రాజ్‌కంవర్‌నూ ఆకర్షించి 'బిచ్ఛూ, హర్ దిల్ జో ప్యార్ కరేగా'ల్లో అవకాశాలు చేజిక్కించుకుందిట రాణి. ఇహనిలా కథ అడ్డం తిరిగేసరికి సలీమ్, రాణికి బదులుగా ఆమె చుట్టమూ, వరసకు చెల్లెలూ అయిన శ్రావణీముఖర్జీని తీసుకున్నాట్ట. ఖాన్లతో చేసి పెద్ద హీరోయిన్ అయినా, ప్రస్తుతం చిత్రాలు రెండు-మూడు ఫ్లాప్ కావడంతో చివరికి రాణి, మళ్లీ సలీమ్ దగ్గరికే రావలసివుంటుందని అనుకుంటున్నారట బాలీవుడ్‌లో.



ఎస్.

తాగుతున్న గ్లాసు పక్కన పెట్టేసి జయ్ ఆమె పొదివి పట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు. "ఏమిటి జయంతీ, ఇలా మాట్లాడుతున్నావ్? నువ్వంటే నాకు చులకన అని ఎందుకనుకుంటావ్? నీ గురించి, బలరాం గురించి తెలుసు కాబట్టే, నమ్మకం ఉంది కాబట్టే నిన్ను పంపించాను. గతాన్ని తవ్వి బాధపడడం అనవసరమని అలా అన్నాను కానీ...



అర్. ఈశ్వరరెడ్డి I.P.S.
(ఎస్పీ: ఇంటెలిజెన్స్)

# కానిస్టేబుల్

(CONSTABLE: రక్షకభటుడు)

పోలీసుకు పర్యాయపదంగా కానిస్టేబుల్ అనేమాట ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రచారంలోకి వచ్చింది. కానిస్టేబుల్ అనే పదం 'కమ్స్ స్టేబులి'(comes stabuli) అనే లాటిన్ పదబంధంనుంచి ఉద్భవించింది. లాటిన్ భాషలో come అంటే officer అనీ, stabuli అంటే గుర్రపుశాల(stable) అనీ అర్థం. అయిదు, ఆరు శతాబ్దాలలో comes stabuli అనే ఈ పద బంధాన్ని Officer of the stable(గుర్రపుశాల అధికారి) అనే అర్థంతో వాడుతుండేవారు; లేదా కమ్స్ స్టేబులి అనే పదాలను మామూలు వ్యవహారభాషలో గుర్రపుశాల అధిపతి(head-groom) అనే అర్థంతోకూడా ఉపయోగించేవారు. కాలక్రమేణా comes stabuli అనే పదబంధంనుంచే కానిస్టేబుల్(constable) అనే మాట ఉద్భవించింది.

ఒకప్పుడు గుర్రపుశాల అధికారికి మారుపేరుగా వాడబడిన కానిస్టేబుల్ అనే పదవి, హోదా పదమూడవ శతాబ్దంనాటికి ఎంతగానో పెరిగింది. పదమూడవ శతాబ్దంలో ఫ్రాన్సులోని పెద్దపెద్ద ప్రభువులు(Lords), రాజుల ఇంటి వ్యవహారాలను చూసే ప్రధానాధికారి(Chief House-hold Officer) హోదాకు కానిస్టేబుల్ పదవి ఎదిగింది. ఆ తర్వాతికాలంలో ఇతన్ని Constable of France అని వ్యవహరించేవారు. రాజులు లేనప్పుడు సైన్యం వ్యవహారాలను ఈ కానిస్టేబుల్ ఆఫ్ ఫ్రాన్సు అనబడే అధికారే చూస్తుండేవాడు. పదమూడు, పదునాలుగవ శతాబ్దాలలో ఇంగ్లీషువారు కానిస్టేబుల్ అనే ఈ మాటను స్వీకరించి తమ దేశంలోని అనేక హోదాల అధికారులను కానిస్టేబుల్ అని పిలిచేవారు. తమ రాజసౌధాలలో పనిచేసే వార్డెన్లను, శాంతిని పరిరక్షించే వివిధ రకాల అధికారులనుకూడా కానిస్టేబుళ్లగానే వ్యవహరించేవారు. కాలక్రమేణా ఈ హోదాలలో అనేకం నిషేధించబడడమో లేదా ఆ యా హోదాలు అలంకారప్రాయంగా మిగిలిపోవడమో జరిగింది. అమెరికాలో police man అనే పదాన్ని ఏ అర్థంతో వాడారో, బ్రిటీష్‌వారు కానిస్టేబుల్ అనే మాటను అదే అర్థంతో వాడారు. ■

పోస్లే అవన్నీ వదిలిపెట్టి బలరాం ఇచ్చిన కాగితాలు ఇలా పట్టుకురా. కాల్చిపారేద్దాం. వాటి సాక్షిగా ఇంకే ఆడదాని వంకా కన్నెత్తి చూడనని ప్రమాణం చేస్తాను. సరేనా?" అంటూ అనునయించేడు జయ్.

జయంతి బ్యాగ్‌లోంచి ఒక కవరు తీసి జయ్‌కిచ్చింది. సిగర్‌లైటర్ అందించింది. సిగర్‌లైటర్ వెలిగించబోయి ఆగి ఆ కవర్ లోని కాగితాలను పైకి లాగి చూసాడు జయ్. అవన్నీ జిరాక్స్ కాపీలు! చూస్తూనే మహోదగ్రుడయ్యాడు.

జయంతీ, బలరాం ఇచ్చిన కాగితాలు ఇవేనా?" అని అడిగేడు తీక్షణంగా.

"అవును. ఏం?"

"ఇవి ఏమిటో తెలుసా? జిరాక్సులు." అంటూ పళ్లు నూరుకున్నాడు జయ్. "ఒరేయ్, బలరాం, ఇంత దగానా? నా భార్యను అప్పనంగా అనుభవించి జిరాక్స్‌లో చేతిలో పెట్టి పంపిస్తావా? బాస్టర్డ్... నిన్ను ప్రాణాలతో వదలకూడదురా..." అంటూ రివ్వున వెళ్లి పిస్తోలు చేతిలోకి తీసుకున్నాడు.

జయంతి కంగారుపడింది.

"తొందరపడకండి. అతన్నేం అనకండి. అతను ఒరిజినల్సే ఇచ్చాడు. నేనే జిరాక్సు కాపీలు తీయించడానికి షాపు కోసం తిరగడంలో లేటయ్యింది. రాత్రి కదా, అన్నీ మూసేసి ఉన్నాయి..."

జయ్ భృకుటి ముడిపడింది." ... జిరాక్సు లెందుకు తీయించావ్?"


"అబద్ధం ఎందుకు చెప్పడం? కావాలనే జిరాక్స్ లిచ్చాను. మళ్లీ ఈ సారి మీరు ఇంకోడికి దగ్గరకు ఇలా వెళ్లమంటే వెళ్లనని చెప్పి బ్లాక్‌మెయిల్ చేయడానికి పనికివస్తుందని..."

"హౌ డేర్ యూ... నువ్వూ, నీ రంకు మొగుడూ కలిసి నన్ను బ్లాక్‌మెయిల్ చేద్దామనుకున్నారన్నమాట! మీ ఇద్దరి మధ్యా ఏమీ జరగలేదని నేను నమ్ముతున్నానని అన్న తర్వాత కూడా నీ ఐడియా మారలేదన్నమాట..."

"మరి అలా నమ్మితే.' నా భార్యను అప్పనంగా అనుభవించి' అన్నమాట ఎందుకు వచ్చింది? బలరాం అనుభవించడానికే నన్ను పంపారని ఒప్పుకున్నట్టయిందిగా. నా శరీరాన్ని అప్పగించి మీ దొంగ వ్యాపారాన్ని కాపాడుకుందామని చూసినట్టయిందిగా..."

భార్య నిలదీయడం జయ్ సహించలేకపోయాడు. "అయితే ఏంటట? మా కన్నా మీ నాన్నకు డబ్బు తక్కువున్నా నిన్నెందుకు పెళ్లి చేసుకున్నానంటావ్? మీ నాన్నకు మాత్రం డబ్బు అక్కర్లేదా? అక్కరలేకపోతే బలరాంకే ఇచ్చి నీ పెళ్లి జరిపించేవాడుగా! నీ అందాన్ని ఎరచూపి మాలాటి కోటీశ్వరులతో వియ్యం అందాడు. ఆయనదీ వ్యాపారమే!" అంటూ అరిచేడు.

జయంతి ఇక సహించలేకపోయింది. " మిస్టర్ జయ్! అన్ని వ్యాపారాలలోనూ నీచమైనది భార్య శరీరాన్ని పెట్టుబడిగా పెట్టి చేసే వ్యాపారం. అలాటి వ్యాపారస్తులకు బతికే అర్హత లేదు." అంటూ అతని చేతిలోని పిస్తోలును గ్లవ్స్ వేసుకున్న చేత్తో లాక్కొని అతని కణత మీద పెట్టి కాల్చేసింది.





రెండు నిమిషాల్లోనే పోలీసులకు ఫోన్ చేసింది. తుపాకీ చప్పుడు విని బెడ్‌రూమ్‌లోకి వచ్చిన తనకు భర్త శవం కనబడిందని, ఎస్కే ఫైనాన్స్ కంపెనీ వ్యవహారాలు బయటకు పొక్కడంతో చాలా మథనపడి 'ఆత్మహత్య' చేసుకోవడానికి నిశ్చయించుకున్నట్టుందని, అందుకే తన జీవితంలో ఆఖరిరోజున పార్టీతో ఉల్లాసంగా గడిపారని కూడా వివరించింది.

భర్త పోయిన ఏడాదికి గానీ బలరాంను పెళ్లి చేసుకోలేదు జయంతి. ■